APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,
వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 200 | పేజీలు : 04 వెల రూ. 2/- | బుధవారం 09-09-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 200 | PAGES : 04 PRICE : 2 | WEDNESDAY 09 SEPTEMBER 2026

## నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు
- వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ



గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ మిగతా 2లో

## ప్రజస్వామ్యానికి మాయాని మచ్చ... డిప్యూటీ సీఎం

- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
- ఈ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ భావజాలం, ఆలోచన స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు.



స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ భావజాలం, ఆలోచన స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. ఈ రోజు మంగళవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. మిగతా 2లో

## మెగా డీఎస్సీపై వైఎస్ జగన్, వైసీపీది దిగజారుడు రాజకీయం



- ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు.
- మెగా డీఎస్సీ ద్వారా సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి వచ్చిన పేరు, ప్రతిష్ఠలను తట్టుకోలేక వైసీపీ స్వార్థ రాజకీయాలకు తెరతీసిందని ధ్వజమెత్తారు.
- డీఎస్సీ అంశాన్ని వైసీపీ నేతలు రాజకీయాలకు వాడుకుంటున్నారని విమర్శించారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి వచ్చిన పేరు, ప్రతిష్ఠలను తట్టుకోలేక వైసీపీ మిగతా 2లో

## తల్లిని దూషిస్తే ఏ కొడుక్కయినా

# రక్తం మరుగుతుంది

### 'ఎవరినీ వదలిపెట్టం..' స్పీకర్‌ను ఓదార్చిన సీఎం రేవంత్

- ★ తెలంగాణకు ఇది చీకటి రోజు
- ★ ఫాంహౌస్ నుంచి సభ్యులను పురిగొల్పారు..
- ★ బీఆర్ఎస్‌ను కాపాడుతున్నారనే అనుమానం కలిగించొద్దు
- ★ స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు 4 కోట్ల రాష్ట్ర ప్రజలకు అవమానం
- ★ ప్రతిపక్ష నేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలి
- ★ అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడిని శాశ్వతంగా బర్తరఫ్ చేయాలి: శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి
- ★ 22ఏపై చర్చకు పట్టుబట్టిన బీజేపీ.. స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చ ముఖ్యమన్న అధికార పక్షం
- ★ తెలంగాణ శాసన సభాపతిపై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి తీవ్రంగా స్పందించారు. బాధ్యులెవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.



హైదరాబాద్: తెలంగాణ శాసన సభాపతిపై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి తీవ్రంగా స్పందించారు. బాధ్యులెవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల సభ్యత్వం రద్దు చేయించే దిశగానూ ఆయన ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. మంగళవారం మిగతా 2లో

## ప్రజాపాలన కాదు.. ఇది ఎమర్జెన్సీ రాజ్యం




- శాసన సభ్యులను, మండలి సభ్యులను సభలోకి రానివ్వకుండా రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు క్రూరంగా దాడి చేసి, సభా హక్కులను కబళించారని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ఓ ప్రకటనలో మండిపడ్డారు.
- ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్లు మండలి సభ్యులు తాతా మధు, నవీన్ రెడ్డిలను అరెస్టు చేయడం తీవ్ర దురదృష్టకరమని అన్నారు.

శాసన సభ్యులను, మండలి సభ్యులను సభలోకి రానివ్వకుండా రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు క్రూరంగా దాడి చేసి, సభా హక్కులను కబళించారని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ఓ ప్రకటనలో మండిపడ్డారు. ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్లు మండలి సభ్యులు తాతా మధు, నవీన్ రెడ్డిలను అరెస్టు చేయడం తీవ్ర దురదృష్టకరమని అన్నారు. హైకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా అక్రమ కేసులు బనాయించి మిగతా 2లో

## 'కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అంతా లోకేశే.. రాజీనామా చేయాల్సిందే"

### డీఎస్సీ అక్రమాలపై ప్రతి ఇంట్లోనూ చర్చ జరుగుతోంది.

- కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్‌ను అమ్మకానికి పెట్టారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు.
- డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు.
- అడ్డ దారిలో ఉద్యోగాలు పొందినవారి వివరాలు ప్రతిరోజూ బయటకు వస్తున్నాయి.



కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్‌ను అమ్మకానికి పెట్టారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. డీఎస్సీ స్కామ్ బాధితులకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి



'కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'..
కేటీఆర్ సంచలన ఆరోపణలు
కాంగ్రెస్ చేపట్టిన ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి కార్యక్రమంపై కేటీఆర్ ధ్వజం
కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని విమర్శ

శాసనసభలో తమ పార్టీ మహిళా ప్రజాప్రతినిధికి జరిగిన అవమానానికి మిగతా 2లో

## సోషల్ మీడియాను ఎంతమంది

# యాక్టివ్ గా వాడుతున్నారు?

### నేతలు సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించాలి: మంత్రి లోకేశ్

- ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన
- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని సోషల్ మీడియాలో తిప్పికొట్టాలని పిలుపు
- ప్రధాని మోదీని, తనను ఉదాహరణగా చూపుతూ నేతలకు దిశానిర్దేశం
- అమరావతి అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశం



తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. మిగతా 2లో

## కిలో ఉల్లిపాయలు రూ.32కే.. వచ్చే వారం నుంచే



- నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.
- ఏపీలో కిలో ఉల్లిపాయలు రూ.32కే సర్కార్ అందించనున్నట్లు తెలిపారు.

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏపీలో కిలో ఉల్లిపాయలు రూ.32కే సర్కార్ అందించనున్నట్లు తెలిపారు. మిగతా 2లో

## ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో

# సమర్థంగా తిప్పికొట్టాలి

### గొడ్డలి పార్టీ దుష్ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దు

- వాట్సప్ గవర్నెన్స్, డిజిటల్ సేవలు.. పాలనలో బెస్ట్ ప్రాక్టీసెస్ పాటించాలి: ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేయాలని సీఎం ఆదేశం
- ఎమ్మార్పీ కంటే ఎక్కువకు మద్యం అమ్మితే కఠిన చర్యలని హెచ్చరిక
- 175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన పనులకు ఆమోదం
- టెక్నాలజీ సాయంతో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



ప్రభుత్వ, పరిపాలన సేవలను ప్రజలకు మరింత సమర్థంగా అందించడంపై దృష్టి సారించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు పిలుపునిచ్చారు. రెండోరోజు లీడర్‌షిప్ కాన్క్లేవ్‌లో ప్రసంగించిన ఆయన, కొన్ని నియోజకవర్గాలు పౌర సేవల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నాయని, అన్ని నియోజకవర్గాలు ఆ ఉత్తమ పద్ధతులను (బెస్ట్ ప్రాక్టీసెస్) అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని, దీనివల్ల ఏటా రూ.1000 కోట్ల ఆదాయం వదులుకుంటున్నామని మిగతా 2లో

## 'డీఎస్సీ అక్రమాల వెనుక నారా లోకేష్ హస్తం'



- డీఎస్సీ అక్రమాలు జరిగినట్టు అధికారులు అంగీకరించారు
- విజిలెన్స్ విచారణ జరుగుతోందని చెప్పారు.. అంటే అక్రమాలు జరిగినట్టు తేలిపోయింది. నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలి" అని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు.

డీఎస్సీ అక్రమాలు జరిగినట్టు అధికారులు అంగీకరించారు.. విజిలెన్స్ విచారణ జరుగుతోందని చెప్పారు.. మిగతా 2లో

# కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలి

రైతుల అన్ని వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలి: సీపీఐ, రైతు సంఘం

తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి

పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే భరించాలి

రైతు కుటుంబాలకు ఆరు నెలల పాటు ఆర్థిక సాయం అందించాలి

దేవనకొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన




**దేవనకొండ, సెప్టెంబర్ 8 (స్ఫూర్తి పత్రిక):** తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను తక్షణమే ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే. మద్దిలేటి శెట్టి, సీపీఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో దేవనకొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆకాశం వైపు ఆశగా చూస్తూ విత్తనాలు వేసిన రైతులకు ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు తీవ్ర నిరాశ మిగిల్చాయని అన్నారు. కర్నూలు జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో వేలాది ఎకరాల్లో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులు పంటలు కళ్లముందే దెబ్బతినడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని పలు గ్రామాల్లో ఎండిపోయిన పంటలను నాయకులు, రైతు ప్రతినిధులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నామని, పంట నష్టంతో అనేక రైతు కుటుంబాలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని అన్నారు.




### ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలి

పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు చెల్లించిన పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించడంతో పాటు, ఇప్పటికే రైతులు చెల్లించిన ప్రీమియం మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు.వర్షాభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి రైతు కుటుంబానికి ఆరు నెలల పాటు నెలకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని కోరారు. రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

### కరువు మండలాలుగా ప్రకటించాలి

కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆలస్యం చేయకుండా నిర్ణయం తీసుకోవాలని అన్నారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో చేపట్టే ఆందోళనల్లో రాజకీయాలకు అతీతంగా రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం దేవనకొండ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘం మండల గౌరవాధ్యక్షుడు జి. తిమ్మప్ప, నాయకులు బజారి వీరాంజి, నరసింహులు, పెద్ద రంగన్న, చంటి, భాస్కర్, లక్ష్మన్న, శ్రీనివాసులు, కృష్ణ, రవి, నరసింహులు, రామాంజి తదితరులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాల అభివృద్ధికి టీడీపీ నాయకుల చర్యలు






- ముళ్లపొదలతో నిండిన ఇంటి స్థలాలను సొంత ఖర్చుతో శుభ్రం చేయించిన నాయకులు
- స్థలాల హద్దులు, రహదారి సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి సమస్య
- ఇంటి స్థలాలకు రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తుల విజ్ఞప్తి
- గ్రావెల్ రోడ్డు కోసం ఇటీవల సర్వే చేసిన పంచాయతీరాజ్ అధికారులు

**దేవనకొండ, సెప్టెంబర్ 8 (స్ఫూర్తి పత్రిక):** దేవనకొండ గ్రామంలోని పేద ప్రజలకు గతంలో కేటాయించిన ఇంటి స్థలాల పరిస్థితిపై టీడీపీ నాయకులు దృష్టి సారించారు. 2003 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వ హయాంలో కస్తూర్బా పాఠశాల వెనుక భాగంలోని సర్వే నంబర్ 804లో నాలుగు ఎకరాల భూమిని పేద ప్రజలకు ఇంటి స్థలాల కోసం కేటాయించినట్లు నాయకులు తెలిపారు.ప్రస్తుతం ఈ స్థలాలు ముళ్లపొదలతో నిండిపోయి ఉండటంతో ప్లాట్లను గుర్తించడం, హద్దులను తెలుసుకోవడం ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే తహసీల్దార్ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలోనూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అయితే ముళ్లపొదలు తొలగించేందుకు ప్రత్యేకంగా నిధులు లేవని అధికారులు తెలిపినట్లు నాయకులు పేర్కొన్నారు. భూమిని సర్వే చేసి ప్లాట్ల హద్దులను మాత్రమే చూపించగలమని సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి తెలిపినట్లు వివరించారు. పలుమార్లు ఇంటి స్థలాల హద్దు రాళ్లు తొలగిపోవడం, ఏ ప్లాట్ ఎక్కడ ఉందో గుర్తించడం కష్టంగా మారడంతో గ్రామస్తులు టీడీపీ నాయకుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.



### సొంత ఖర్చుతో ముళ్లపొదల తొలగింపు

గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని టీడీపీ సీనియర్ నాయకుడు బడిగింజల రంగన్న, మాజీ ఎంపీటీసీ ఆకుల వీరేష్ ఆధ్వర్యంలో సొంత ఖర్చుతో జేసీబీని ఏర్పాటు చేసి ముళ్లపొదలను తొలగించే పనులను ప్రారంభించారు. ప్లాట్లను స్పష్టంగా గుర్తించేలా స్థలాన్ని శుభ్రం చేయడం ద్వారా ప్రజలకు కొంతవరకు ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని వారు తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాల ప్రాంతానికి గ్రామ పటంలో రహదారి ఉన్నప్పటికీ ప్రస్తుతం అదే మార్గంలో హంద్రీ--నీవా కాలువ వెళ్లడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఇంటి స్థలాలకు వెళ్లే దారిలో రైతులకు కూడా ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

### గ్రావెల్ రోడ్డు కోసం సర్వే

ఇంటి స్థలాలకు రహదారి సౌకర్యం కల్పించే అంశంలో ఇటీవల పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వి.బి.జి. రాంజీ పథకం ద్వారా గ్రావెల్ రోడ్డు ఏర్పాటు కోసం సర్వే నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. భవిష్యత్తులో ఇంటి స్థలాల వద్దకు సులభంగా చేరుకునేలా రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి కుక్కల తిమ్మయ్య, చింతా మధు, టి. మురళి, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిటికీ తెలుగుదేశం విజయవంతం

– యూనిట్ ఇన్చార్జ్ కదిరికోట షాలేము రాజు



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 8 (స్ఫూర్తి పత్రిక):: పట్టణంలో 7,8వ వార్డు నందు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం విజయవంతంగా వంద శాతం పూర్తయిందని యూనిట్ ఇన్చార్జ్,టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరి కోటషాలేము రాజు తెలిపారు.ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ డోర్ టు డోర్ కార్యక్రమం విజయవంతంగా జరిగినందుకు ఎనిమిదో వార్డు మరియు 7వ వార్డు ప్రజలు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కొత్తగా విడుదల చేసిన సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యను పరిష్కారం మార్గం చూపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ యూనిటీ అధ్యక్షులు కదిరికోట షాలేము రాజు,వార్డు అధ్యక్షులు అంబేద్కర్,వార్డు ఉపాధ్యక్షులు కనకే నాగరాజు,బూత్ కన్వీనర్లు ఎం వీరేష్,రాము,హనుమంతు,టిడిపి కార్యకర్తలు సుందర్ రాజు,నరసన్న, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధులపై సెర్ప్ బృందం పరిశీలన



నందవరం సెప్టెంబర్ 8 (స్ఫూర్తి పత్రిక): గ్రామంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు చేపడుతున్న జీవనోపాధి కార్యక్రమాలను నందవరం ఏపీఎం రాఘవేంద్ర ఆధ్వర్యంలో సెర్ప్ బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా నందవరం మండలం ముగతి గ్రామానికి విచ్చేసిన సెర్ప్ బృందం సభ్యులు దస్తగిరి స్వామి విఓ నుండి వివో అధ్యక్షురాలు, కార్యదర్శి,విఒ ఓబిలు చిన్న స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమై,వారు నిర్వహిస్తున్న జీవనోపాధి కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం ప్రతి గ్రూప్ సభ్యురాలు ఒక ఎంటర్ప్రెనుర్ (పారిశ్రామిక వేత్త ) చేయాలనే ఉద్దేశ్యాన్ని తెలియచేయడం జరిగింది. ఇందుకు సిబ్బంది పని చేయాలని ఆదేశించడం జరిగింది.మహిళలు చేపడుతున్న వివిధ ఉపాధి కార్యక్రమాలు,వాటి ద్వారా పొందుతున్న ఆదాయం, ఎదుర్కొం టున్న సమస్యలు తదితర అంశాలపై బృందం సభ్యులు వారితో మాట్లాడారు.సెర్ప్ అధికారి మాట్లాడుతూ, బ్యాంకు లింకేజీ,శ్రీనిధి, సిఐఎఫ్,ఉన్నతి, అప్పులు సక్రమంగా చెల్లించాలి మన డబ్బులు– మన లెక్కలు ప్రతి నెల నెల యాప్ అప్డేట్ చేసుకోవాలి, తెలిపారు .మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.సెర్ప్ బృందం తమ జీవనోపాధి కార్యక్రమాలను పరిశీలించి,తమతో నేరుగా మాట్లాడటం పట్ల మహిళలు సంతో షం వ్యక్తం చేశారు.సెర్ప్ టీమ్ విజయవాడ నుండి హనుమాన్ నాయక్



,అడిషనల్ డైరెక్టర్ కుమార స్వామి,పి.ఈ.యల్.ఎచ్.నాన్ ఫార్మ్ జిల్లా డీపీఎం ఎల్ హెచ్,నరసమ్మ , ఐబీ ,ఏపీఎం ( డి పి ఎం యు ), అయ్యన్న,నందవరం ఏపీఎం రాఘవేంద్ర,యల్.సి జనార్దన్,సీసీ చిన్నమ్మ , వీఓఏ లు,దస్తగిరి, వెంకటరామిరెడ్డి, మంగమ్మ, మార్తమ్మ స్వయం స్వయం సహాయక చిన్న సంఘాలు లీడర్లు ,మహిళలు హాజరయ్యారు.

# బీఆర్ఎస్ దాడిలో గాయపడ్డ మహిళా పోలీసులకు మంత్రి సీతక్క పరామర్శ

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద నిన్న(సోమవారం) బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దాడిలో గాయపడ్డ మహిళా పోలీసులను మంత్రి సీతక్క పరామర్శించారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను మంత్రికి మహిళా పోలీసు అధికారులు వివరించారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసభ్యంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను అసభ్యంగా తాకారని.. దానికి సంబంధించిన విజువల్స్ చూపించి.. సీతక్కకు మహిళా పోలీసులు ఫిర్యాదు చేశారు.'మా డ్యూటీలు మేము చేస్తుంటే టీ షర్టులు విసిరేసి మీది మీదికి వచ్చారు.. విధి నిర్వహణలో మేము చాలా ఇబ్బందులు పడ్డాం' అని మహిళా పోలీసులు వివరించారు.

# విద్యార్థినులకు లైంగిక వేధింపుల ఆరోపణలు

ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెన్షన్

విచారణ అనంతరం చర్యలు తీసుకున్నట్లు డీఈఓ పి.రమేష్ వెల్లడి



కాకినాడసెప్టెంబర్ 8 (స్ఫూర్తి పత్రిక): కాకినాడ: విద్యార్థినులను లైంగికంగా వేధించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసినట్లు కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ తెలిపారు. ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపిన అనంతరం నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పీఎస్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రెడ్డి శ్రీనివాసరావు, యు.కొత్తపల్లి మండలం మూలపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పీఎస్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జోగా సురేష్‌పై విద్యార్థినులను లైంగికంగా వేధించారనే ఆరోపణలు వచ్చాయి.ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన విద్యాశాఖ అధికారులు సంబంధిత అంశాలపై విచారణ చేపట్టారు. విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాలను పరిశీలించిన అనంతరం ఇద్దరు ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు వేసినట్లు డీఈఓ పి.రమేష్ వెల్లడించారు.విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, పాఠశాలల్లో విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ స్పష్టం చేసింది. విద్యార్థినుల భద్రత విషయంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు.విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెన్షన్ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# గుత్తి మున్సిపల్ కార్యాలయంలో బిఎల్వోలుకి సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం.



గుత్తిసెప్టెంబర్ 8 (స్ఫూర్తి పత్రిక): గుత్తి మున్సిపాలిటీ కార్యాలయం నందు మంగళవారం మున్సిపల్ కమిషనర్ సురేంద్ర ఆధ్వర్యంలో సాధారణ మునిసిపల్ ఎన్నికలు-2026 లో భాగంగా గుత్తి మునిసిపాలిటి పరిధిలో గల 32 వార్డుల యందు యస్.సి , యస్.టి మరియు బి.సి ఓటర్లు గుర్తించు ప్రక్రియ మీద బి.యల్.ఓ లకు మరియు సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ఎలక్షన్ డేటా సిబ్బందికి అదేశాలుగా శిక్షణ కార్యక్రమం అనంతరం డేటా ను త్వరితగతిన పూర్తీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు, టి.పి.బి.ఓ అప్ప స్వామి , ఎలక్షన్ క్లర్క్ శంకర్ , మునిసిపల్ సిబ్బంది, బి.యల్.ఓ లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చెట్నేపల్లి నందు గురుపూజోత్సవ సన్మాన సభ.




గుత్తిసెప్టెంబర్ 8 (స్ఫూర్తి పత్రిక): గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని చెట్నే పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం గురుపూజోత్సవ సన్మాన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అవార్డు తీసుకున్న బి శామ్యూల్ ప్రతాప్ దంపతులకు, అదేవిధంగా చెట్నే పల్లి ప్రధానోపాధ్యాయులైన జిల్లా అవార్డు గ్రహీత దేశాయి నాగరాజు దంపతులకు సన్మాన కార్యక్రమం పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రవి నాయక్ మనోహర్ అదేవిధంగా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకన్న కోట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాన్ గుత్తి ఆర్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు రామాంజనమ్మ బేతపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగనాథ్ బసినేపల్లి ప్రధానోపాధ్యాయులు సీతానంద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ అవార్డు గ్రహీతల యొక్క 30 సంవత్సరాల కృషి ని వివరిస్తూ నిరంతరం కష్టపడి ప్రేమతో తమ వృత్తిని నిర్వహిస్తూ ఉంటే విజయం ఎప్పుడూ తమ వెనకే ఉంటుందని అనేక విషయాలు తెలియజేయడం జరిగింది అదే విధంగా చెట్నేపల్లి పాఠశాల ఉపాధ్య బృందం ఐకమత్యంగా పనిచేస్తూ పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అందరూ సీనియర్ ఉపాధ్యాయులు పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ గణిత ఉపాధ్యాయులు జయరాజు పద్మజ అశ్వత్ రెడ్డి కృష్ణమూర్తి చాంద్ బాషా మాదన్న రాజకుమారి రమాదేవి ఇందిరా తల్లిదండ్రులు కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగింది.

# కోనంకిలో పోలీసుల కార్డన్ సెర్చ్

30 బైకులు, ఒక ఆటో స్వాధీనం





పిడుగురాళ్ళ సెప్టెంబర్ 8 (స్ఫూర్తి పత్రిక): పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొనంకి గ్రామంలో పోలీసుల కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పిడుగురాళ్ల సీఐ వెంకట్రావు ఆధ్వర్యంలో 50 మంది పోలీసులతో గ్రామం లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 30 బైకులు మరియు ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్రావు మాట్లాడుతూ, సహజంగా గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరకు మోటారు సైకిళ్ళు అమ్మకానికి వచ్చినపుడు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తక్కువ ధరకు వస్తుంది అనుకుంటే ముఖ్యం గా అవి దొంగ బండ్లు అని మనం గ్రహించాల్సి ఉంటుంది అని అన్నారు. దొంగ వాహనాలు కొనుగోలు చేసినట్లయితే అమ్మిన వారితో పాటు వాటిని కొనుగోలు చేసిన వారిని కూడా ముద్దాయిలుగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఎవరు దొంగ వాహనాన్ని కొనుగోలు చేయరాదని సూచించారు. ముఖ్యంగా రాబోయే రెండు మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకుని ఎవరైనా అల్లర్లు సృష్టించాలనుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అల్లర్లు సృష్టించే వారిపై కేసుల నమోదు చేసి జైలుకి పంపించవలసి వస్తుందని సిఐ హెచ్చరించారు. అల్లర్లు సృష్టించే వారిపై అవసరమైతే లాఠీ ఛార్జ్ చేయడం జరుగుతుందని సిఐ అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటరావు తో పాటు ఎస్సై మోహన్, ఏఎస్ఐ హనుమంతరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు కాంగ్రెస్ కరెంట్ షాక్




తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ సరఫరా లేక అంధకారంలో మగ్గవలసి వస్తుందని ఉమ్మడి ఏపీ చివరి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రజలను భయపెట్టారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ హయాంలో నిత్యం విద్యుత్ కోతలతో సతమతమయ్యారు. అనేక చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు మూతపడ్డాయి. ఎంతోమంది ఉపాధి కోల్పోయి రోడ్డునపడ్డారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ సర్కార్ మొదట విద్యుత్‌రంగంపైనే దృష్టి సారించింది. ఈ క్రమంలోనే పదేండ్ల పాటు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సుపరిపాలనను అందించింది. అయితే, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలుచేయకపోగా ఇప్పుడు ప్రజలకు కరెంట్ షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతుండటం ఆందోళనకరం. పరాయి పాలకుల హయాంలో కరెంటు సమస్యలతో అతలాకుతలమైన తెలంగాణ ప్రాంత ప్రజలు పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఊపిరి పీల్చుకున్నా రు. కేసీఆర్ హయాంలో విద్యుత్‌రంగ స్వరూపమే మారిపోయింది. ప్రణాళికా బద్ధంగా కేసీఆర్ చేపట్టిన చర్యలతో విద్యు త్తు కోతలకు అడ్డుకట్ట పడింది. విద్యుత్తు ఉత్పాదనలో తెలంగాణ మిగులు రాష్ట్రం గా అవతరించింది. అయితే, రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో ఒక్కసారిగా విద్యుత్ సంక్షోభం తలెత్తింది. విద్యుత్ ఉత్పాదన, నిర్వహణా లోపాల కారణంగా కోతలు పునరావృతమవుతున్నాయి. అయితే, ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న ప్రజలపై విద్యుత్ చార్జీల పెం పుతో పెనుభారం మోపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధపడుతుండటం ఆందోళనకరం. ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించి గద్దెనెక్కిన కాంగ్రెస్.. ప్రజలు హామీలు అమలుచేయాలని ఒత్తిడి చేస్తుండటంతో వారిపై రకరకాల పన్నుల భారాన్ని మోపుతున్నది. తెలంగాణలోనే కాకుండా కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లోనూ అక్కడి ప్రభుత్వాలు దొడ్డిదారిన ప్రజలపై భారం మోపుతున్నాయి. గ్యారెంటీలను అమలుచేయలేక కుంటిసాకులతో కాలయాపన చేస్తున్నాయి. ఒక ప్రణాళిక లేని పాలనతో తప్పటడుగులు వేస్తున్న కాంగ్రెస్ సర్కార్ విద్యుత్ చార్జీలు పెంచాలనే ప్రతిపాదనలను తెరపైకి తీసు కువచ్చింది. తద్వారా ప్రజలపై రూ.18, 500 కోట్ల మేర అదనపు భారం పడే అవ కాశాలున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో రూ.14,222 కోట్లు ఆదాయలోటు ఉన్నదని డిస్కంలు విద్యుత్ నియంత్రణ మండలిలో పిటిషన్ దాఖలు చేశాయి. ఉత్పత్తి సంస్థల నుంచి కొనుగోలు చేస్తున్న కరెంట్‌కు, వినియోగదారులకు పంపిణీ చేస్తున్న కరెంటుకు మధ్య భారీ లోటు ఉన్నదని, దాన్ని పూడ్చేందుకుగాను చార్జీల పెంపునకు అవకాశమివ్వాలని ఈఆర్సీకి విన్నవించాయి. అయి తే, వాస్తవ రెవెన్యూ వ్యత్యాసం రూ.5,95 8 కోట్లు మాత్రమే ఉంటుందని ఎస్పీడీసీఎల్ అంచనా వేస్తుండటం గమనార్హం. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ఇప్పటికే వ్యవసాయరంగం మొదలుకొని పారిశ్రామికరంగం వరకు అన్నిరంగాలు సంక్షోభంలో కూరుకుపోయాయి. ఈ దశ లో విద్యుత్ చార్జీల పెంపు సరికాదని, ప్రతిపాదనలను తిరస్కరించాలని విద్యుత్ నియంత్రణ మండలికి బీఆర్ఎస్ విజ్ఞాప న పత్రం అందజేసింది. పారిశ్రామికరంగానికి సంబంధించి అన్ని క్యాటగిరీలకు ఒకేరకంగా చార్జీలు వసూలు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అంతేకాదు, ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజల నడ్డి విరవాలనే కుట్ర చేస్తున్నది. హైటెన్షన్ (హెచ్‌టీ) వినియోగదారులకు 11 కేవీ కనెక్షన్‌కు వసూలు చేస్తున్నట్టుగానే.. 33 కేవీ, 132 కేవీ కనెక్షన్లకు కూడా చార్జీలు వసూ లు చేయాలనే ప్రతిపాదనలున్నాయి. ప్రస్తుతం పరిశ్రమలకు సంబంధించి 11 కేవీ యూనిట్‌కు రూ.7.65, 33 కేవీకి రూ.7.15, 132 కేవీకి రూ.6.65 చొప్పు న డిస్కంలు వసూలు చేస్తున్నాయి. అయి తే, ఇకపై ఈ మూడు క్యాటగిరీలకు 11 కేవీ మాదిరిగానే యూనిట్‌కు రూ.7.65 చొప్పున వసూలు చేస్తే పరిశ్రమలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుంది. పరిశ్రమలపైనే కాకుండా స్థిర చార్జీల పేరిట గృహ వినియోగదారులపై గుదిబండ మోపాలని కాంగ్రెస్ సర్కార్ చూస్తున్న ది. ఇండ్లల్లో వాడుకునే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు ఫిక్స్ డ్ ఛార్జీ ప్రస్తుతం రూ.10 వసూలు చేస్తుండగా.. దాన్ని రూ.50కి పెంచాలని డిస్కం లు కోరాయి. అంటే ప్రజలపై ఐదు రెట్ల భారం పడనున్నది. 200 యూనిట్లలోపు వాడే వినియోగదారులకు గృహజ్యోతి పేరి ట ఉచిత కరెంటు ఇస్తామని చెప్పిన కాం గ్రెస్ సర్కారు లబ్ధిదారుల సంఖ్యలో భారీ గా కోత పెట్టింది. గతంలో ఎన్ని కష్టాలు ఎదురైనా కేసీఆర్ సర్కార్ ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని పడనీయలేదు. విద్యుత్ చార్జీలు పెంచాలని డిస్కంలు ప్రతిపాదనలు పంపి నా కేసీఆర్ ప్రభుత్వం అంగీకరించలేదు. అంతేకాదు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా అందించిన కేసీఆర్ సర్కార్ రూ.వేల కోట్ల భారాన్ని మోసింది. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పాదనను పదేండ్లలో మూడు రెట్లకు పైగా పెంచింది. విద్యుత్ రంగంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విప్లవాత్మక మార్పు ల కారణంగా రాష్ట్రంలో ఉపాధి అవకాశా లు పెరిగాయి. పారిశ్రామికంగా రాష్ట్రం కొత్త పుంతలు తొక్కింది. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఒత్తి డి చేసినా కేసీఆర్ సర్కార్ అంగీకరించలే దు. అయితే, ఈ విషయమై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి తెలపాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ నిలదీసినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోహం చాటేశారు.

### విద్యుత్ చార్జీల పెంపునకు డిస్కంలు చూపుతున్న కారణాలు


సహేతుకంగా లేవని విద్యుత్‌రంగ నిపుణులు చెప్తున్నారు. విద్యుత్ ప్లాంట్లలో ఉత్పాదకత పడిపోతుండటంతో ప్రభుత్వం బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేయాల్సి వస్తున్నది. అసమర్థ నిర్వహణ, అసంబద్ధ విధానాల ఫలితంగానే ఈ దుస్థితి తలెత్తుతున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పారిశ్రామిక ప్రగతి మందగించిం ది. అందుకు విద్యుత్ సంక్షోభమే కార ణం. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగా అనేక పరిశ్రమలు తరలిపోయాయి. డిస్కంలకు పరిశ్రమలే వెన్నెము క. కరెంటు చార్జీల పెంపుతో విద్యుత్ వ్యవ స్థ కుదేలవడంతో పాటు పారిశ్రామిక రం గం కూడా కుప్పకూలే ప్రమాదం ఉన్నది. పరిశ్రమలన్నింటినీ ఒకేగాటన కట్టే ప్రయ త్నం చేస్తుండటం కుటీర, చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమల పాలిట శాపంగా మార నున్నది. ఒకవేళ విద్యుత్ నియంత్రణ మండలి చార్జీల పెంపు ప్రతిపాదనలను ఆమోదిస్తే తెలంగాణలో మళ్లీ 2014 ముందున్న సంక్షోభ పరిస్థితులు తలెత్తుతాయి. విద్యు త్ కోతలు, చార్జీల పెంపు అంటే 'బంగారు తెలంగాణ'ను మరోసారి అంధకారంలోకి నెట్టివేయడమే. అసలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యుత్‌రంగంపై స్పష్టమైన విధా నమంటూ ఏదీ లేదు. విద్యుత్ సమస్యల పై ప్రభుత్వం దాటవేత ధోరణిని అవలంబించడమే అందుకు తార్కాణం. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ చార్జీల విషయంటలో ఒంటెత్తు పోకడలకు పోయిన టీడీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. 2000లో చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం విద్యుత్ చార్జీ లు పెంచి జలియన్ వాలాబాగ్ తరహాలో బషీర్‌బాగ్‌లో ఉద్యమకారులపై కాల్పులు జరిపింది. అప్పుడు డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న కేసీఆర్ చార్జీల పెంపును తీవ్రంగా నిరసించారు. బాబు నిర్ణయాలతో ఏకీభవించని కేసీఆర్ అన్ని పదవులకు రాజీనామా చేసి టీడీపీ నుంచి బయటకు వచ్చారు. విద్యుత్ చార్జీల పెంపు విషయంలో ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడకపోతే ప్రజల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదురవడం తప్పదు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆ ఉద్యమాన్ని ముందుండి నడిపిస్తుంది. అందుకే, ప్రజలపై పెనుభారం మోపే చార్జీ ల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి.

# తైవాన్‌కు ఆయుధాలు విక్రయించేందుకు అమెరికా అంగీకారం తీవ్రంగా ఖండించిన చైనా



చైనా-తైవాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో తైవాన్‌కు 200 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాల విక్రయానికి అమెరికా అంగీకరించింది. ఈ ఒప్పందాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. వీటిని తక్షణం నిలిపివేయాలని కోరింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ ప్రకటనలో పేర్కొంది. 'తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలి. తైవాన్ జలసంధిలో శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీసే ప్రమాదకరమైన చర్యలను వెంటనే ఆపాలి. చైనా తన జాతీయ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటుంది' అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది. మరోవైపు ఆయుధాల విక్రయంపై తైవాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. చైనా బెదిరింపుల నేపథ్యంలో మాతృభూమిని రక్షించుకునే బాధ్యత తమకు ఉందని వెల్లడించింది. కాగా తైవాన్ తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటి నుంచో వాదిస్తోంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల తమ దేశం చుట్టూ 153 చైనా సైనిక విమానాలు చక్కర్లు కొట్టినట్లు తైవాన్ రక్షణశాఖ వెల్లడించింది. అంతేగాక యుద్ధానికి సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తన దళాలకు పిలుపునిచ్చినట్లు ఆ దేశానికి చెందిన మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో తైవాన్‌కు 200 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాల విక్రయానికి అమెరికా అంగీకారం తెలిపింది. ఈ ఒప్పందం చైనాకు మింగుడు పడటంలేదు.

# కార్డియాక్ అరెస్ట్ వచ్చేందుకు నెల రోజుల ముందే ఈ లక్షణాలు కనిపిస్తాయి జాగ్రత్త పడండి



ప్రస్తుత తరుణంలో చాలా మంది కార్డియాక్ అరెస్ట్‌తో చనిపోతున్న విషయం తెలిసిందే. కార్డియాక్ అరెస్ట్ అంటే గుండె పోటు అని అనుకుంటారు. అది నిజమే కానీ ఇది కాస్త భిన్నంగా ఉంటుంది. కార్డియాక్ అరెస్ట్ అంటే గుండెకు ప్రసారం అయ్యే పంపింగ్ వ్యవస్థ పనిచేయదు. ఇది జరిగిన మరుక్షణమే గుండె ఆగి మరణిస్తారు. ఇది హార్ట్ ఎటాక్ కు కాస్త భిన్నమైంది. ఇది చాలా ప్రమాదకరమైంది. ప్రస్తుతం చాలా మంది కార్డియాక్ అరెస్ట్ బారిన పడి వెంటనే చనిపోతున్నారు. అయితే ఇందుకు కారణాలు ఏమున్నప్పటికీ కార్డియాక్ అరెస్ట్ వచ్చేందుకు నెల రోజుల ముందే పలు లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు.

### తీవ్రమైన అలసట, నీరసం..

కార్డియాక్ అరెస్ట్ వచ్చేందుకు నెల రోజుల ముందే మనకు పలు సంకేతాలను శరీరం తెలియజేస్తుందట. వాటిని పసిగట్టడం ద్వారా జాగ్రత్త పడవచ్చని డాక్టర్లు చెబుతున్నారు. కార్డియాక్ అరెస్ట్ వచ్చే ముందు తీవ్రమైన అలసటగా, నీరసంగా ఉంటుంది. చిన్న పని చేసినా చాలు తీవ్రంగా అలసిపోతారు. విపరీతమైన నీరసం ఉంటుంది. ఏమాత్రం చురుగ్గా ఉండరు. యాక్టివ్‌గా పనిచేయలేకపోతుంటారు. అడుగు తీసి అడుగు వేయడం కష్టమవుతుంది. ఈ లక్షణాలు కనిపిస్తున్నాయంటే మాత్రం దాన్ని కార్డియాక్ అరెస్ట్‌గా భావించాలి. వెంటనే డాక్టర్ ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి.


### శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది..

కార్డియాక్ అరెస్ట్ వచ్చే ముందు శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బంది అవుతుంది. ఛాతిపై ఏదో బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. శ్వాస ఆడడం కష్టంగా మారుతుంది. అదేవిధంగా ఛాతిలో అసౌకర్యంగా ఉంటుంది. ఇక గుండె కూడా అసాధారణ రీతిలో కొట్టుకుంటుంది. గుండె కొట్టుకునే వేగం బాగా పెరుగుతూ తగ్గుతూ ఉంటుంది. అలాగే పాదాలు, చేతుల్లో వాపులు కనిపిస్తాయి. అక్కడంతా నీరు చేరుతుంది. వేలితో టచ్ చేస్తే చర్మం లోపలికి పోతుంది. ఇలా గనుక ఎవరిలో అయినా లక్షణాలు కనిపిస్తుంటే వారికి కార్డియాక్ అరెస్ట్ రాబోతుందని తెలుసుకోవాలి. దీంతో వెంటనే జాగ్రత్త పడాలి. డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఏదైనా సమస్య ఉంటే టెస్టుల్లో తేలిపోతుంది. దీంతో డాక్టర్ సూచన మేరకు చికిత్స తీసుకుని ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఇక గుండె పోటు వచ్చే ముందు కూడా దాదాపుగా ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి. కాకపోతే గుండెపోటును కాస్త భిన్నంగా వైద్యులు చెబుతారు.

### గుండె పోటు వేరే..

రక్తనాళాల్లో ఏవైనా అడ్డంకులు ఏర్పడితే గుండె పోటు వస్తుంది. గుండె పోటు వచ్చిన వారిని మొదటి గంటలో జాగ్రత్తగా చూసుకుంటే వారు బతికే అవకాశాలు ఉంటాయి. కానీ కార్డియాక్ అరెస్ట్ అలా కాదు. ఇది వచ్చిందంటే మరణించాల్సిందే. కాబట్టి పైన తెలిపిన లక్షణాల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండండి. ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోండి. లేదంటే తరువాత బాధపడినా ప్రయోజనం ఉండదు.

# రోజుకు 3 నుంచి 4 లీటర్ల నీళ్లను తాగాల్సిందే ఎందుకంటే



అధిక బరువును తగ్గించుకోవడం అన్నది ఎంత కష్టంగా ఉంటుందో అందరికీ తెలిసిందే. బరువు పెరగడం సులభమే. కానీ దాన్ని తగ్గించుకోవడం చాలా కష్టం. ఇందుకు గాను స్ట్రిక్ట్ డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. చిరు తిండి తినాలనే యావను తగ్గించుకోవాలి. ఆహారం తక్కువగా తినాలి. రోజూ వ్యాయామం చేయాలి. ఇలా పలు కఠిన నియమాలను పాటిస్తే గానీ బరువు తగ్గరు. అయితే దీంతోపాటు బరువును తగ్గించుకోవడంలో నీళ్లు కూడా ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. చాలా మంది బరువు తగ్గేందుకు కావల్సిన అన్ని మార్గాలను పాటిస్తారు. కానీ నీళ్లను సరిగ్గా తాగరు. వాస్తవానికి బరువును తగ్గించుకునేందుకు నీళ్లు కూడా ముఖ్య పాత్రను పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### మెటబాలిజం పెరుగుతుంది..

రోజూ కనీసం 3 నుంచి 4 లీటర్ల నీళ్లను అయినా తాగాల్సి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. నీళ్లను సరిగ్గా తాగితేనే ఎన్ని వ్యాయామాలు చేసినా, డైట్‌ను పాటించినా ఫలితం ఉంటుందని వారంటున్నారు. నీళ్లను సరిగ్గా తాగకుండా ఏం చేసినా వృథాయేనని బరువు అంతగా తగ్గరని వారు చెబుతున్నారు. కాబట్టి రోజూ తగినన్ని నీళ్లను తాగాల్సి ఉంటుంది. నీళ్లను రోజూ తగినన్ని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. అకాడమి ఆఫ్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ అనే జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం రోజూ తగనన్ని నీళ్లను తాగడం వల్ల శరీర మెటబాలిజాన్ని పెంచుకోవచ్చని తేలింది. కనుక రోజూ తగినన్ని నీళ్లను తాగాల్సి ఉంటుంది.


### కొవ్వు కరుగుతుంది..

నీళ్లను రోజూ తగినన్ని తాగడం వల్ల శరీరంలో చేరే క్యాలరీలు కూడా తగ్గుతాయని ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఒబెసిటీలో వెల్లడించారు. కాబట్టి రోజూ తగినన్ని నీళ్లను తాగితే బరువు తగ్గడం తేలికవుతుంది. నీళ్లను తాగడం వల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది కూడా బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. నీళ్లను సరిగ్గా తాగితే శరీరం కొవ్వును మరింత సమర్థవంతంగా కరిగిస్తుంది. ఈ విషయాన్ని క్లినికల్ ఎండోక్రైనాలజీ అండ్ మెటబాలిజం అనే జర్నల్‌లో ప్రచురించారు.

### జీర్ణవ్యవస్థకు మంచిది..

నీళ్లను సరిగ్గా తాగడం వల్ల పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో సుఖ విరేచనం అవుతుంది. మలబద్ధకం నుంచి బయట పడవచ్చు. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా జరిగితే బరువు తగ్గడం తేలికవుతుందని క్లినికల్ న్యూట్రిషన్ అనే జర్నల్‌లో వివరాలను ప్రచురించారు. కనుక ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నీళ్లను సరిగ్గా తాగాల్సి ఉంటుంది. రోజుకు కనీసం 3 నుంచి 4 లీటర్ల నీళ్లను అయినా సరే తాగాలని డాక్టర్లు చెబుతున్నారు. ఉదయం నిద్ర లేవగానే కనీసం 1 లీటర్ వరకు నీళ్లను తాగినట్లయితే రోజులో కావల్సిన నీళ్ల కోటాలో దాదాపుగా 25 శాతం పూర్తవుతుంది. మిగిలిన కోటాను రోజులో చాలా సులభంగా పూర్తి చేయవచ్చు. కాబట్టి బరువు తగ్గాలని చూస్తున్న వారు నీటి విషయంలో కూడా జాగ్రత్తలు పాటించడం మంచిది. లేదంటే ఎన్ని ప్రయత్నాలు చేసినా బరువు తగ్గలేరు. కనుక నీళ్లను రోజూ తప్పనిసరిగా తగినన్ని తాగాల్సి ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు.

# ప్రశ్నించే హక్కునూ కాలరాస్తరా



ముఖ్యమంత్రి రేవంత్ కార్యాలయంలో మూసీ నది సుందరీకరణ కోసం ఓ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మెయిన్‌హార్ట్' అనే సంస్థ పాల్గొన్నది. ఈ సమావేశ అనంతరం మూసీ నది సుందరీకరణ కోసం మెయిన్‌హార్ట్ సంస్థ ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి కార్యాలయం మీడియాకు ప్రకటించింది. అయితే, రాష్ట్ర ప్రజానీకం గమనించవలసిన ముఖ్య విషయం ఏమంటే%ా% 2024, జనవరి 22 నాడే మెయిన్‌హార్ట్ సంస్థతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుబాయ్‌లో పర్యటించారు. ఒక ప్రైవేట్ కంపెనీకి ఎలాంటి కాంట్రాక్టులు దక్కకముందే, ఎలాంటి సమావేశాలు జరగకముందే రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డి ఆ ప్రైవేట్ కంపెనీ యజమానితో కలిసి విదేశీ పర్యటన చేయడం ఆశ్చర్యకరం. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మాస్టర్ ప్లాన్ కోసం, కన్సల్టెంట్ సర్వీసుల ఎంపిక ప్రక్రియ కోసం నిర్వహించిన టెండర్లపై నాకే కాదు, రాష్ట్ర ప్రజలకు కూడా ఎన్నో సందేహాలు కలు గుతున్నాయి. ఈ టెండర్ ప్రక్రియను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే, కావాలనే 'మెయిన్‌హార్ట్' కంపెనీకి అప్పగించినట్టు అర్థమవుతున్నది. రాజకీయ నాయకుల జోక్యం కారణంగానే రేవంత్ ప్రభుత్వం టెండర్ నిబంధనలను ఉల్లంఘించిందనే ఆరోపణలకు బలం చేకూరుతున్నది. అందుకోసమే ప్రాజెక్టు వ్యయం రూ.50,000 కోట్ల నుంచి ఏకంగా రూ.1.50 లక్షల కోట్లకు పెరిగిందనే చర్చ రాష్ట్రంలో జరుగుతున్నది. అంతేకాదు, ముఖ్యమంత్రి రేవంత్ కూడా పదే పదే 'మెయిన్ హార్ట్' సంస్థ తరఫున ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ఈ కంపెనీని తానే ఎంపిక చేసినట్టు చెప్పడం కూడా టెండర్ నిబంధనలను ఉల్లంఘించడమే. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ ప్రభుత్వం మూసీ నదిని సుందరీకరణ చేయబోతున్నదని ప్రకటించారు. ఆ తర్వాతనే ఎంఆర్‌డీసీఎల్ అధికారులు మూసీ ప్రాజెక్టు మాస్టర్ ప్లాన్ కోసం కంపెనీల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ మేరకు ప్రభుత్వం ఆసక్తి గల కంపెనీల నుంచి ఫిబ్రవరి 5న టెండర్లను ఆహ్వానించింది. ఇందులో 10 కంపెనీలు బిడ్లు దాఖలు చేయగా, వాటితో ప్రీ బిడ్ మీటింగ్ నిర్వహించారు. తర్వాత టెండర్ల విషయంలో ఏడు కంపెనీలకు మాత్రమే టెక్నికల్‌గా అర్హత ఉన్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత ఏప్రిల్ 10న రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ)ల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసి, జూన్ 24ను ఆఖరి తేదీగా నిర్ణయించింది. అయితే, అర్హులైన ఏడు కంపెనీల్లో ఐదు కంపెనీలు మాత్రమే స్పందించి ఆర్ఎఫ్‌పీలను సమర్పించాయి. వాటిలో ఎస్ఏఐ కన్సల్టెన్సీ కంపెనీ అతి తక్కువకు బిడ్డింగ్ చేసింది. అయినప్పటికీ ఆరు నెలల తర్వాత సాంకేతిక కారణాలను ఉటంకిస్తూ, ఇతర వివరణలేవీ ఇవ్వకుండానే ఆర్ఎఫ్‌పీలను ఎంఆర్‌డీసీఎల్ రద్దుచేసింది. ఎంఆర్‌డీసీఎల్ రద్దుచేసిన ఈ తీరు పలు అనుమానాలకు తావిస్తున్నది. ఈ టెండర్‌లో సాయి కన్సల్టెన్సీ రూ.60 కోట్లకు అతితక్కువగా బిడ్ చేసిన కంపెనీ. ఆ తర్వాత వారం రోజులకు ముందే ప్రభుత్వం మరోసారి ఆర్ఎఫ్‌పీలను ఆహ్వానించింది. కానీ, ఆ సమయానికి కేవలం ఎల్ఈఏ అసోసియేట్స్, మెయిన్‌హార్ట్ కంపెనీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అందులో ఎల్ఈఏ కంపెనీ రూ.141 కోట్లకు బిడ్ దాఖలు చేయగా, మెయిన్‌హార్ట్ కంపెనీ రూ.143 కోట్లకు బిడ్ దాఖలు చేసింది. ఈ లెక్క ప్రకారం మూసీ సుందరీకరణ ప్రాజెక్టును ఎల్ఈఏ కంపెనీకే ఎంఆర్‌డీసీఎల్ అధికారులు అప్పగించాల్సి ఉన్నది. కానీ, వారం రోజుల తర్వాత సాంకేతిక కారణాలను చూపుతూ ఎల్ఈఏ కంపెనీని తిరస్కరించినట్టు మెయిన్‌హార్ట్ మాత్రమే పోటీలో మిగిలిందని ప్రభుత్వం చెప్పింది. ఆ తర్వాత రూ.141 కోట్ల బిడ్‌తో 'మెయిన్‌హార్ట్'ను ఎల్-1గా ప్రకటించారు. ఈ మూడు అంశాల నేపథ్యంలోనే మూసీ సుందరీకరణ ప్రాజెక్టు-మెయిన్‌హార్ట్ సంస్థ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు కారణమయ్యాయి. అందుకే, రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టు డీపీఆర్‌ను అందించగలిగే అనేక సంస్థలను ఆకర్షించడంలో ప్రభుత్వం ఎందుకు ఫెయిల్ అయింది? ఈ టెండర్లలో అధిక సంఖ్యలో కంపెనీలు పాల్గొనేలా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు? వంటి అనుమానాలు ప్రజల్లో సహజంగానే తలెత్తుతున్నాయి, తలెత్తాయి కూడా. అందుకే, ఇంత పెద్ద ప్రాజెక్టు ప్రాపర్టీ మేనేజ్‌మెంట్‌లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందనే విమర్శలు వచ్చాయి. అయితే, పలు సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టులు తొలగించి, క్షమాపణలు చెప్పాలని 'మెయిన్‌హార్ట్' సంస్థ నాకు లీగల్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. సదరు సంస్థ పంపిన లీగల్ నోటీసుల్లోనే తనపై ఉన్న ఆరోపణలను ఒప్పుకున్నది. అయితే ఈ సందర్భంగా మెయిన్‌హార్ట్ కంపెనీ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకోవాల్సిన అవసరం ఉన్నది. పాకిస్థాన్‌లో జరిగిన రెండు భారీ కుంభకోణాలకు, మెయిన్‌హార్ట్ కంపెనీకి సంబంధాలున్నాయి. రావీ రివర్ ఫ్రంట్ కాంట్రాక్టులో లాహోర్ డెవలప్‌మెంట్ అథారిటీ వాళ్లు మెయిన్‌హార్ట్ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం వాటిలో ఒకటి కాగా, ఇండ్ల నిర్మాణానికి సంబంధించి జరిగిన రూ.3,000 కోట్ల కుంభకోణంలో ఈ కంపెనీకి ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయడం రెండ వది. కంపెనీ యజమానులు పరారీలో ఉన్న ట్లు ఆ నోటీసులో పేర్కొనడం గమనార్హం. ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా కోర్టు పత్రాల రూపంలో ఉన్నాయి. అంతేకాకుండా, పాట్నా విమానాశ్రయంలో మెయిన్ హార్ట్ కంపెనీ అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కూడా సదరు కంపెనీని బ్లాక్‌లిస్టులో పెట్టింది. వీటికి సంబంధించి ఆర్టీఐ ద్వారా బయటికి వచ్చిన సమాచారం, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వాళ్లు కోర్టుకు సమర్పించిన పత్రాలు కూడా ఉన్నాయి. ఝార?ండ్‌లో కాంగ్రెస్, జేఎంఎం పార్టీలతో కూడిన సంకీర్ణ ప్రభుత్వం ఉన్నది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ ఇండియా కూటమిలో భాగస్వామి. అయినప్పటికీ హేమంత్ సోరేన్ కూడా మెయిన్‌హార్ట్‌పై సీబీఐ విచారణ కోరారు. అంతేకాదు, ఝార?ండ్‌లో కూడా మెయిన్‌హార్ట్ సంస్థ బ్లాక్‌లిస్ట్‌లో ఉండటం గమనించాల్సిన విషయం. ఒక బాధ్యత గల తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్‌లో నేను సోషల్ మీడియా కన్వీనర్‌గా కొనసాగుతున్నాను. మా పార్టీ తరఫున టీవీ చర్చల్లోనూ పాల్గొంటాను. అంతేకాదు, ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధన విద్యార్థిగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే తప్పుడు నిర్ణయాలను విశ్లేషించి ప్రశ్నించే హక్కును ప్రజాస్వామ్యం నాకు కల్పించింది. మూసీ నది సుందరీకరణ కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చవుతాయని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారు. ఆయన రాజకీయ బృందాలను వెంటపెట్టుకొని తెలంగాణ ప్రజల సొమ్ముతో దుబాయ్, లండన్, సియోల్ లాంటి నగరాల్లో కూడా పర్యటిస్తున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే ఎలాంటి డీపీఆర్, డిజైన్ లేకుండానే పేద ప్రజల ఇండ్లను కూల్చివేస్తున్నది. ఒక రాష్ట్ర పౌరునిగా ఇందుకు సంబంధించిన ఏ అంశంలోనైనా ప్రభుత్వాన్ని, ప్రాజెక్టును చేపట్టిన మెయిన్‌హార్ట్ సంస్థను ప్రశ్నించే హక్కు నాకున్నది. అది నా బాధ్యత కూడా. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అనేది రాష్ట్రానికి సంబంధించిన అంశం. అలాంటి కాంట్రాక్టును ఇప్పటికే రకరకాల ఆరోపణలు ఎదుర్కొంటున్న 'మెయిన్‌హార్ట్' సంస్థ దక్కించుకోవడం నన్ను విస్మయానికి గురిచేసింది. అందుకే సదరు కంపెనీకి సంబంధించిన గత చరిత్రను ప్రజలకు చెప్పదలచుకున్నాను. అందులో భాగంగానే ఈ తతంగాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేశాను. అందుకే, రాష్ట్ర ప్రభుత్వం కేసులని, లీగల్ నోటీసులని నన్ను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నది. తెలంగాణ ఉద్యమంలోనే ఎన్నో కేసులను ఎదుర్కొన్న నన్ను ఇలాంటి కేసులు ఎలాంటి భయానికి గురిచేయవు. అలాచేయడం కూడా ఈ ప్రభుత్వానికి సరికాదు. ఇది ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే. తెలంగాణ ప్రజల తరఫున, మూసీ నది పరీవాహక ప్రాంతంలో నివసించే స్థానికుల పక్షాన ఎంతటి న్యాయ పోరాటానికైనా నేను సిద్ధం.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool | Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com